ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 20-9-2025 సంపుటి : 1 సంచిక :97 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## కొన్ని దేశాలు డ్రగ్స్ నియంత్రణలో విఫలమయ్యాయి

మాదకద్రవ్యాల రవాణా దేశాల జాబితా విడుదల చేసిన అమెరికా

మొత్తం 23 దేశాల పేర్లను అధికారికంగా ప్రకటించిన ట్రంప్



మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాకు ప్రధాన కేంద్రాలుగా ఉన్న దేశాల జాబితాను అమెరికా విడుదల చేసింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా కాంగ్రెస్‌కు సమర్పించిన అధికారిక మిగతా 2లో

## గాజాపై భీకర దాడులు

దక్షిణం వైపు వెళ్లిపోవాలంటూ ప్రజలకు హెచ్చరికలు

ఇజ్రాయెల్ జనహననానికి పాల్పడుతోందన్న ఐరాస



జెరూసలేం: గాజా నగరంపై ఇజ్రాయెల్ ఆర్మీ దాడులను మరింత తీవ్రతరం చేసింది. హమాస్ సైనిక వనరుల నాశనమే లక్ష్యంగా గ్రౌండ్ ఆపరేషన్ చేపట్టినట్లు ప్రకటించింది. మిగతా 2లో

## ల్యాండింగ్ కుదరక సముద్రంపై విమానం చక్కర్లు

డ్యూటీలో అలర్ట్ గా ఉండాల్సిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది నిద్రలోకి జారుకోవడంతో ప్రయాణికులతో ఉన్న విమానం సముద్రంపై చక్కర్లు కొట్టాల్సి వచ్చింది



డ్యూటీలో అలర్ట్ గా ఉండాల్సిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది నిద్రలోకి జారుకోవడంతో ప్రయాణికులతో ఉన్న విమానం సముద్రంపై చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. మిగతా 2లో

### ఇండోసోల్ కంపెనీ కోసం బలవంతంగా

## భూములు లాక్కోవడం లేదు



- ఇండోసోల్ పరిశ్రమ భూసేకరణపై మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరణ
- రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకోవడం లేదని స్పష్టీకరణ
- ఎకరాకు రూ. 20 లక్షల పరిహారం పెంచడంతో రైతుల అంగీకారం

స్వచ్ఛందంగానే భూములు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారని వెల్లడి

- రూ. 43 వేల కోట్ల పెట్టుబడితో 30 వేల మందికి ఉపాధి అవకాశం
- గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు పారిపోయాయని విమర్శ మిగతా 2లో

### జీఎస్టీ సంస్కరణలు

# గేమ్ ఛేంజర్

జీఎస్టీ 2.0 సంస్కరణలపై దేశంలోనే తొలి తీర్మానం చేసిన ఏపీ శాసనసభ

సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజర్ అని అభివర్ణించిన సీఎం చంద్రబాబు

ప్రజలకు ముందుగానే వచ్చిన దసరా, దీపావళి బోనస్ అని వ్యాఖ్య

99 శాతం వస్తువులు 5 శాతం పన్ను శ్లాబులోకి వస్తాయని వెల్లడి

నిర్మాణ రంగం, వ్యవసాయం, ఆరోగ్య బీమా రంగాలకు భారీ ఊరట

సంస్కరణల ప్రయోజనాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారానికి ప్రభుత్వం యోచన

జీఎస్టీ సంస్కరణలు గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలపై అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

గతంలో రాష్ట్రాలు కూడా రకరకాల ట్యాక్సులు కట్టేవని తెలిపారు.

జీఎస్టీ సంస్కరణలతో పేదలు జీవితాలు మారతాయని చెప్పారు.

ఆర్థిక వ్యవస్థతకు జీఎస్టీ సంస్కరణలు ఊతమిస్తాయని చంద్రబాబు తెలిపారు.

సంస్కరణలకు తాను ముందుంటానని చంద్రబాబు తెలిపారు.

**జీఎస్టీ 2.0... ప్రజలకు ఇది పండుగ బోనస్**

**ఆర్థిక ఇబ్బందులు వచ్చినా దేశం, రాష్ట్రమే ముఖ్యం**

**నెల్లూరు రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు పరిహారం**

**ఆర్థిక ఇబ్బందులు వచ్చినా దేశం, రాష్ట్రమే ముఖ్యం**



'వన్ నేషన్- వన్ విజన్' నినాదంతో ముందుకెళ్లాలి. డబుల్ ఇంజిన్ గ్రోత్ సాధించే దేశంగా భారత్ ఎదుగుతుంది. కొత్త పన్నులతో వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థకు రూ.2లక్షల కోట్లు సమకూరుతుంది" అని సీఎం వివరించారు.

జీఎస్టీ సంస్కరణలు గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలపై అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. గతంలో రాష్ట్రాలు కూడా రకరకాల ట్యాక్సులు కట్టేవని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలతో పేదలు జీవితాలు మారతాయని చెప్పారు. మిగతా 2లో

### కూటమి పాలన అంటూ ప్రత్యేకంగా ఏమీ లేదు...

## ఆ ముసుగులో టీడీపీ పాలిస్తోంది



- ఏపీలో ఉన్నది టీడీపీ ప్రభుత్వమే అన్న ధర్మాన
- రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన లేదని విమర్శ
- రాజధాని నిర్మాణం కోసం లక్ష కోట్లు అప్పు చేస్తారా? అని మండిపాటు
- రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది కూటమి పాలన కాదని, అది కేవలం తెలుగుదేశం పార్టీ పాలన మాత్రమేనని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది కూటమి పాలన కాదని, అది కేవలం తెలుగుదేశం పార్టీ పాలన మాత్రమేనని వైసీపీ సీనియర్ నేత, మిగతా 2లో

### తీగలాగుతుంటే మోడీ డొంక కదులుతోంది..

## ఈసీ స్పందించకుంటే అదే నిజమని నమ్ముతాం

**బీజేపీకి ఈసీ కీలుబొమ్మ అని షర్మిల మండిపాటు**

దేశవ్యాప్తంగా పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ

నకిలీ లాగిన్లతో ఓట్లు తొలగించడం ఉగ్రవాద చర్యతో సమానమని ఫైర్

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.



కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని, దీని వెనుక ప్రధాని మోదీ ఉన్నారని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓట్ల తొలగింపు వ్యవహారంపై ఆధారాలతో మాట్లాడుతుంటే, ప్రధాని మోదీ బండారం మిగతా 2లో

### ప్రజలకు లాభదాయకంగా

## జీఎస్టీ సంస్కరణలు



ప్రజలకు లాభదాయకమైన సంస్కరణలు కేంద్రం తీసుకొచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

అల్పాదాయ వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ఎంతో ప్రయోజనకరమన్నారు.

సామాన్యులు వినియోగించే ఉత్పత్తుల ధరలు తగ్గుతున్నాయన్నాయని పవన్ తెలిపారు.

ప్రజలకు లాభదాయకమైన సంస్కరణలు కేంద్రం తీసుకొచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మిగతా 2లో

### 11 సీట్లు వచ్చిన వారు ప్రతిపక్ష హోదా

# అడిగితే గూబ పగలగొట్టాలి

**అది అసలు పార్టీనే కాదు: వైసీపీపై మంత్రి అచ్చెన్న ఫైర్**

11 సీట్లు తెచ్చుకుని ప్రతిపక్ష హోదా ఎలా అడుగుతారన్న అచ్చెన్నాయుడు

జగన్ అసెంబ్లీకి రావాలని వ్యాఖ్య

వైసీపీ నేతలు బావిలో దూకాలన్న అనురాధ

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 11 అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఎలా అడుగుతారని ప్రశ్నిస్తూ, ఆయన చెంప పగలగొట్టాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న భారీ వర్షం



- నగరంలో మరోసారి భారీ వర్షం కురుస్తోంది.
- ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.

హైదరాబాద్: నగరంలో మరోసారి భారీ వర్షం కురుస్తోంది. ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం మిగతా 2లో

### జనంలోకి ఎప్పుడు రావాలో

# కేసీఆర్‌కు తెలుసు

పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా తయారయిందని వ్యాఖ్య

నియంతలా సీఎం రేవంత్

సీఎం వేధింపుల వల్లే మెట్రో నుంచి ఎల్అండ్‌టీ నిష్క్రమణ

త్వరలో ఎమ్మార్ ఆస్తులను అమ్మే ప్రయత్నాల్లో సీఎం

జైపాల్ రెడ్డి కుటుంబ భూముల కోసమే ఫోర్త్ సిటీకి రోడ్డు

రేవంత్ రెడ్డి ముమ్మాటికీ బీజేపీ మనిషి, ఎంపీలను అమ్మేశారు

ప్రజల్లోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ఆయన ప్రజల్లోకి వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

తనపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారని, చేనేత పరిశ్రమను అతలాకుతలం చేశారని ఆయన ఆరోపించారు.

**సరైన సమయంలో జనంలోకి వస్తారన్న కేటీఆర్**

**ముఖ్యమంత్రి నియంతలా వ్యవహరిస్తున్నారు**

**రాష్ట్రంలోని అన్నివర్గాలను ప్రభుత్వం వేధిస్తోంది**



రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారని, అలాంటప్పుడు సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టు తీర్పు వచ్చేదాకా అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరని అన్నారు.

ప్రజల్లోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ఆయన ప్రజల్లోకి వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మిగతా 2లో

### ప్రజల అవసరాలు

## ఆకాంక్ష మేరకే పని చేస్తాం



- ప్రజల ఆకాంక్ష అవసరాల మేరకే శాశ్వత గుర్తింపు కై పనిచేస్తామని సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.
- సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకో ఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమానాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. మిగతా 2లో

# గిరిజన నాయకుల పిలుపు

**- ఛల్ ఛలో హైదరాబాద్**



**గాయత్రి వార్తలు :**
ఉదయం :- 10- 00 గంటలకు ఇందిరాపార్క్ లంబాడీల ఆత్మగౌరవ బహిరంగ సభకు మన రిజర్వేషన్ ను మనమే కాపాడుకొనుటకు స్వచంధంగా వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయండి మిత్రమా.
హుస్నాబాద్ నియోజకవర్గ గిరిజన నాయకులు పిలుపు!
బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుంది! భారత రాజ్యాంగం అమలులో వచ్చిన రోజు నుండే ఆర్టికల్ 342 ప్రకారం /లంబాడీలను ఎస్టీలుగా గుర్తించబడ్డారు!,లంబాడీ,బంజారాలు ఒక్కటేనని గుర్తించి తెలంగాణలో 20 సంవత్సరాల నష్టపోయిన లంబాడీలను 1976 ఏరియా రిమూవల్ రెస్ట్రిక్షన్ యాక్ట్ ద్వారా ఎస్టీ లుగా రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్లో 14 మెజార్టీతో బిల్లు పాసై రాష్ట్రపతి అమోదం ద్వారా గుర్తించబడ్డాదని దీనిపైన తప్పుడు ప్రచారం చేస్తూ రాజ్యాంగబద్ధంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికై అన్నదమ్ముల కలిసి మెలిసి ఉన్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ప్రయోజనంకోసం తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే భద్రాచలం,, సోయం బాపురావు మాజీ ఎంపీ అదిలాబాద్ లు ఇలాంటి తప్పుడు ప్రచారాలు మనుకోవాలి రాజకీయ లబ్ధి కోసం ఐక్యంగా ఉన్న గిరిజన నాయకులు

## మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని రాంబాబు కుమారి దంపతులను ఇటీవల కన్ను ఆపరేషన్ సందర్భంగా పరామర్శించిన జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**గాయత్రి వార్తలు :**
పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి భర్త అయినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చేని రాంబాబు ఇటీవల కాలంలో కంటికి ఆపరేషన్ అయ్యి హాస్పిటల్లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితోపాటు రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు జెడ్పిటిసి సభ్యులు ఏసుపోగు దేవమణి - శ్రీనివాసరావు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోనంగి ముక్కంటి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు బజయ సాయి పానుగంటి బ్రహ్మానాయుడు యువజన విభాగ అధ్యక్షులు బొజ్జ సాయి



తదితరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని మృహదేహం లభ్యం

**గాయత్రి వార్తలు :**
ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల లింగమడుగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి , చల్లా రవి ఇంటి ముందు గల వేముల వీరాస్వామి బావిలో చనిపోయి వెల్లకిల పడివున్నాడని ఆత్మకూర్ పోలీస్ వారికి సమాచారం రాగా, ఆత్మకూర్ పోలీస్ వారు అక్కడికి వెళ్ళి పరిశీలించి అట్టి శవాన్ని బయటకి తీసి



పోస్ట్ మార్టం నిమిత్తం, వరంగల్ ఆసుపత్రికి తరలించడం జరిగినది. ఇట్టి వ్యక్తికి వయసు సుమారు 45 నుండి 50 సంవత్సరములు కలిగి తెలుపు రంగు గల గీతల ఫుల్ షర్టు, నీలం రంగు గల 7 వ నెంబర్ గల చెప్పులు దరించి, మృతుడి కుడి చేయి వుంగరపు వేలుకు ఒక రింగ్ కలదు. మృతిని ముఖం పూర్తిగా పురుగులు తిని గుర్తుపట్టని స్తితిలో కలదు.ఇట్టి వ్యక్తి మరణం పై కేసు నమోదు చేసి విచారిస్తున్నాము. ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టిన వారు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కి లేదా క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాం.8712685225 ,

# యూరియా కొరతను తీర్చి రైతులను ఆదుకోండి కాంగ్రెస్ పార్టీ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**
**( రిపోర్టర్- రంజిత్ చిత్తూరి )**



కిసాన్ కాంగ్రెస్ పార్టీ మరియు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టరేట్ నందు గల డిఆర్ఓ కీ కాంగ్రెస్ పార్టీ తరపున యూరియా కొరతను నివారించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.రాష్ట్రంలో రైతులు యూరియా కొరత వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని అదేవిధంగా యూరియా కృత్రిమ కొరతల కారణంగా రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారని వారికి ప్రభుత్వం వెనువెంటనే యూరియా కొరతను నివారిస్తూ రైతులకు భరోసా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాబు, జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తడ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్.

**- నిరుపేదల వైద్యానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్**
**- జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగంతం కృష్ణ.**
**- నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపత్కాలంలో అండగా నిలబడి అత్యున్నత**
**- వైద్య సేవలకు అందిస్తున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి.**



**గాయత్రి వార్తలు :**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామంలో వివిధ గ్రామాల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ లను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి చేతుల మీదుగా నస్తీపూర్ గ్రామానికి చెందిన చిగురి లక్ష్మి భర్త చిగురి నర్సయ్య గార్లకి 33500 చెక్కును జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ నర్సాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి చేతుల మీదుగా వరిగుంతం కృష్ణ చిగురు లక్ష్మికి చెక్కును అందించడం జరిగింది జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురైన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు సీఎం రేవంత్ రెడ్డి. నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఇప్పటికే 1500 కోట్ల పైగా నిధులు సీఎం సహాయనిధి పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అందజేశారని ఆయన తెలిపారు అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి గారు మా నస్తీపూర్ గ్రామానికి దాదాపు మూడు లక్షల 50 వేల రూపాయల చెక్కులను సీఎం సహాయ నిధులు మా గ్రామానికి అందించినందుకు రాజన్న ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రే కృష్ణ టి పి సి సి మైనార్టీ కార్యదర్శి ఎం ఏ హాకీం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవలో మరో ముందడుగు..

**- 9,13,000 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఆవుల రాజిరెడ్డి.**

**గాయత్రి వార్తలు :**
నర్సాపూర్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి దౌల్తాబాద్‌లోని బాలాజీ గార్డెన్స్‌లో హత్నూర మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మొత్తం ?9,13,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సీఎంఆర్ఎఫ్ సహాయం మాకు నిజమైన భరోసాగా నిలిచింది. వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న మా కుటుంబాలకు ఇది ఆశాకిరణంగా మారింది. ఈ సహకారం అందించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే ఎల్లప్పుడూ మా సమస్యలను పట్టించుకుని, సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా కృషి చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు" అన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మల్యాల మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గాయత్రి వార్తలు :**
మల్యాల మండలంలోని చొప్పదండి శాసనసభ్యులు మెడిపల్లి సత్యం మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.. అలాగే పలు కుల సంఘం భవనాలకు, అంగనవాడి కేంద్రాలకు, మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన




చేయడం జరిగింది.. మల్యాల లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, దారం ఆది రెడ్డి, లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, శనీగరపు తిరుపతి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మేక లక్ష్మణ్, సింగల్ విండో చైర్మన్లు చంద్రశేఖర్, ముత్యాల రామలింగ రెడ్డి, మిట్ట్రీ శ్రీనివాస్, కనకట్ల జలంధర్ కులకాని మారుతి, ముప్పరపు సాగర్, సొంత ప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ చారి, నాగుల పేట సంజీవ్, హరినాథ్, నులుగొండ సురేష్, ప్రసాద్ ,ఎండి ఇమామ్, మరాటి లక్ష్మీనారాయణ, సుల్తాన్ సుదర్శన్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, సతీష్ రెడ్డి, యాగండల సుమన్ గౌడ్, కిషన్ రెడ్డి,సుల్తాన్ లచ్చయ్య, తిరుపతి, రమేష్ నరసయ్య, ముద్దం శ్రీనివాస్, నరేష్, రాశ్వర్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## జోగన్ పల్లి లో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ను పరిశీలించిన ఎంపిడివో రామకృష్ణ



**గాయత్రి వార్తలు :**
కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పశువుల అన్నపూర్ణ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ను కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ శుక్రవారం రోజున పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హకీమ్, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సైదు గంగాధర్, బిట్టుకు సహదేవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీతి మార్గమునందు జీవము కలదు దాని త్రోవలో మరణమే లేదు సామెతలు

**గాయత్రి వార్తలు :**
ది 06/09/2025 శనివారం రోజున మా తండ్రి గారైన కొదమల ప్రభుదాసు ప్రభువునందు నిద్రించినారని తెలుపుటకు చింతించుచున్నాము ది 20/09/2025 శనివారం ఆదరణ కూడిక చిట్యాల గ్రామంలో మా స్వగృహమునందు జరుగును అవును తెలియపరచటమైనది ఇట్లు కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు చిట్యాల గ్రామం వత్సవాయి మండలం ఎన్టీఆర్ జిల్లా సెల్ : 9866252377 కీ "శ" కొదమల ప్రభుదాసు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్



# పీరియాడిక్ డ్రామాలో?

కథానాయకుడు నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్'తో సెట్స్‌పై బిజీగా ఉన్నారు. 'దసరా' విజయం తర్వాత వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ రెండో చిత్రం.. వచ్చే ఏడాది తెరపైకి రానుంది. దీని తర్వాత నాని - సుజీత్ కాంబోలో ఓ కొత్త సినిమా మొదలు కానుంది. అయితే ఈలోగానే మరో కొత్త కలయిక కూడా కుదిరినట్లు తెలుస్తోంది. 'హాయ్ నాన్న' చిత్రంతో వెండితెరకు పరిచయమైన దర్శకుడు శౌర్యువ్ మరోసారి నానితో కలిసి పని చేయనున్నట్లు సమాచారం. ఇది వీళ్ల గత సినిమాకి పూర్తి భిన్నంగా.. పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథతో ఉండనుందని తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌ను వచ్చే ఏడాది ఆరంభంలో ప్రకటించే అవకాశముంది. సుజీత్ చిత్రం పూర్తి కాగానే సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది.



# 'వృషభ' ప్రపంచానికి స్వాగతం

ఈ మధ్య కాలంలో 'తుడరుమ్'లో ట్యాక్సీ డ్రైవర్‌గా.. 'హృదయపూర్వం' చిత్రంలో ప్రేమికుడిగా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు హీరో మోహన్‌లాల్. ఇప్పుడాయన యోధుడిగా తెరపై సాహసాలు చేయడానికి సిద్ధమయ్యారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'వృషభ'. నంద కిశోర్ దర్శకుడు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఇన్‌స్టా వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "వృషభ' ప్రపంచానికి స్వాగతం" అనే వ్యాఖ్యను జోడించింది. ఉత్కంఠభరితంగా సాగుతున్న ఈ టీజర్‌లో యుద్ధభూమిలో కత్తి చేతపట్టి మోహన్‌లాల్ చేస్తున్న సాహసాలు ఆకట్టుకుంటున్నాయి. తండ్రీ కొడుకుల మధ్య భావోద్వేగపూరిత పోరాటంగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. రాగిణి ద్వివేది, నేహా సక్సెనా తదితరులు నటిస్తున్నారు. శోభా కపూర్, ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం దీపావళి సందర్భంగా రాబోతుంది.

# మీరు మరీ అంత పర్‌ఫెక్ట్ కాదు!

జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ జంటగా తెరకెక్కిన చిత్రం 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'. శశాంక్ ఖైతాన్ దర్శకుడు. ధర్మ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ సినిమా అక్టోబరు 2న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా ఈ సినిమా నుంచి 'పర్‌ఫెక్ట్' అనే గీతాన్ని ఆవిష్కరించింది. "మీరు చాలా పర్‌ఫెక్ట్.. అలా అని మరీ అంత పర్‌ఫెక్ట్ కాదు" అంటూ విడుదలైన ఈ పాట హీరోహీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ.. సన్నీ, తులసీగా వారు వేసిన హుక్ స్టెప్పులతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ గీతాన్ని గురురంధావా ఆలపించారు. ఈ చిత్రంలో సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్, అక్షయ్ ఒబెరాయ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.



# ట్రైలర్‌కు వేళాయే!



ఈసారి దీపావళి మోత దసరాకంటే ముందే వినిపించాలని ఫిక్స్ అయినట్టున్నారు పవన్‌కల్యాణ్. ఇక్కడ చేతిలో గన్నులు చూస్తుంటే అదే ఖాయం అనిపిస్తోంది. 'నెత్తురు మరిగిన హంగ్రీ చీతా... శత్రువును ఎంచితే మొదలు వేట... చూపుగాని విసిరితే ఓర కంట... డెత్ కోట కన్ఫమ్ అంట...' అంటూ తెరపై 'ఓజీ' విజృంభణ ఎలా ఉంటుందో ఇప్పటికే పాటతో చెప్పకనే చెప్పిన చిత్రబృందం, ఇక ట్రైలర్‌తో అభిమానుల్ని మరింతగా ఊరించేందుకు సిద్ధమైంది. ఈ నెల 21న 'ఓజీ' ట్రైలర్‌ని విడుదల చేస్తున్నట్టు గురువారం ప్రకటించింది. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా... సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓజీ'. ప్రియాంక మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హష్మీ ముఖ్య భూమిక పోషించారు. డి.వి.వి.ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. ఈ నెల 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ఊపందుకొన్నాయి. అందులో భాగంగానే ట్రైలర్‌ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాశ్‌రాజ్ పోషించిన సత్య దాదా పాత్ర లుక్‌నీ విడుదల చేశారు. ఓజాస్ గంభీర పాత్రలో పవన్‌కల్యాణ్ తెరపై సందడి చేయనున్నారు. ఈ చిత్రానికి తమన్ స్వరకర్త.

# ఆంధ్ర కింగ్ వచ్చాడు



త్వరలో 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న ఈ సినిమాని పి.మహేశ్‌బాబు తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఉపేంద్ర ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. దీంట్లో తను టైటిల్‌కి తగ్గట్లుగా ఆంధ్ర కింగ్ అనే సూపర్‌స్టార్ పాత్రలో కనువిందు చేయనున్నారు. ఆయన వీరాభిమానిగా సాగర్ పాత్రలో రామ్ అలరించనున్నారు. ఇది ఒక అభిమాని బయోపిక్‌గా ఉండనుందని.. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా నవంబరు 28న విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: వివేక్ - మెర్విన్, ఛాయాగ్రహణం: సిద్ధార్థ నుని.

# కల్కి నుంచి దీపికా పదుకొణె అవుట్

కల్కి' 2898 సినిమా సీక్వెల్ నుంచి ప్రముఖ నటి దీపికా పదుకొణెను తొలగిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. కల్కి ఫస్ట్ పార్ట్‌లో కీలక పాత్రలో నటించిన దీపికా రెండో భాగంలో నటించట్లేదని వైజయంతీ మూవీస్ గురువారం వెల్లడించింది. ఒక ప్రాజెక్ట్‌కు పూర్తి కమిట్‌మెంట్ అవసరమని కానీ దీపికాతో ఆ కమిట్‌మెంట్‌ను కొనసాగించలేకపోయామని నిర్మాణ సంస్థ పేర్కొంది. అయితే దీని వెనుక ఉన్న అసలు కారణాన్ని మాత్రం వైజయంతీ వెల్లడించలేదు. మరోవైపు తన రెమ్యునరేషన్ పెంచాలని రోజుకు కేవలం ఏడు గంటలే పనిచేస్తానని అలాగే తనతో వచ్చే 25 మంది టీమ్‌కు ఫైవ్ స్టార్ వసతులు కావాలని దీపికా డిమాండ్ చేసిందని కొన్ని వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై దీపికా పదుకొణె కానీ ఆమె బృందం కానీ ఇంతవరకు అధికారికంగా స్పందించలేదు. ఈ వివాదంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చ నడుస్తుండగా.. ఈ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. నాగ్ అశ్విన్ కల్కి సినిమాలోని ఒక వీడియోని ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. కృష్ణుడు అశ్వత్థామతో చెప్పిన 'కర్మ నుంచి ఎవరూ తప్పించుకోలేరు, నీ కర్మను నువ్వు అనుభవించాల్సిందే' అని చెప్పే డైలాగ్‌ను షేర్ చేశాడు. దీనికి 'జరిగిన దాన్ని మనం మార్చలేం, కానీ తర్వాత ఏం జరగాలో మనమే నిర్ణయించుకోవచ్చు' అని రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌ను నాగ్ అశ్విన్ దీపికాను ఉద్దేశించే పెట్టారని పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# దమ్మురేపుతున్న శాన్వీ శ్రీవాస్తవ



ఈ బ్యూటీ చేసింది తెలుగులో నాలుగు సినిమాలే.. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కొన్ని సినిమాల్లో తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది. కానీ చేసిన సినిమాల్లో మొదటి సినిమా తప్ప మిగిలినవి అన్ని ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఆమె తెలుగు సినిమాలకు పూర్తిగా దూరం అయ్యింది. ఇంతరభాషల్లో సినిమాలు చేస్తుంది. కానీ అక్కడ కూడా స్టార్ గా ఎదగలేకపోయింది. లవ్లీ సినిమా గుర్తుందా.? ఆది సాయి కుమార్ హీరోగా నటించిన ఈ సినిమాకు బీఏ జయ దర్శకత్వం వహించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది శాన్వీ శ్రీవాస్తవ. తొలి సినిమాతోనే తన క్యూట్ పర్ఫామెన్స్ తో కవ్వించింది. ఆతర్వాత ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వచ్చాయి. సుశాంత్ అడ్డా, మంచు విష్ణు రౌడీ, మరోసారి ఆదితో ప్యార్ మే పడిపోయానే సినిమాల్లో నటించింది. కానీ అవేమి వర్కౌట్ కాలేదు. దాంతో కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళింది. అక్కడ కాస్త పర్లేదు అనిపించుకుంది. ఆ మధ్య అతడే శ్రీమన్నారాయణ డబ్బింగ్ మూవీతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ సమయంలో శాన్వీ మాట్లాడుతూ తెలుగులో అవకాశాలు రావడం లేదు అని కన్నీళ్లు పెట్టుకుంది. తనకు ఎందుకు ఛాన్స్ లు రాలేదో అర్థం కావడం లేదు అని స్టేజ్ పైనే కన్నీళ్లు పెట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు కన్నడలోనే సినిమాలు చేస్తుంది. అక్కడ కూడా ప్రస్తుతం శాన్వీ శ్రీవాస్తవకు చెప్పుకోదగ్గ సినిమాలు రావడం లేదు. సోషల్ మీడియాతోనే ఈ చిన్నది కాలం గడిపేస్తుంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

# తమిళ నటుడు రోబో శంకర్ కన్నుమూత



తమిళ హాస్య నటుడు రోబో శంకర్ (46) కన్నుమూశారు. రెండో రోజుల క్రితం తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. చెన్నైలో మంగళవారం ఓ సినిమా చిత్రీకరణ సమయంలో స్పృహతప్పి పడిపోవడంతో శంకర్‌ను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆయన పరిస్థితి విషమించి గురువారం రాత్రి మరణించారు. సినిమాల్లోకి రాకముందు ఓ ప్రైవేటు టీవీ ఛానెల్‌లో మిమిక్రీ కార్యక్రమం ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు సుపరిచితులయ్యారు. రోబో తరహాలో నృత్యం చేయడం ద్వారా రోబో శంకర్‌గా గుర్తింపు పొందారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. విశ్వాసం, పులి, సింగం 3, కోబ్రా తదితర చిత్రాల్లో నటించారు. కామెర్ల సంబంధ వ్యాధితో శంకర్ బాధపడుతున్నట్లు సమాచారం. శంకర్ మృతికి నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్ హాసన్ తదితరులు సంతాపం ప్రకటించారు.

# కుర్రకారులకు హీటెక్కిస్తున్న అనుపమ పరమేశ్వరన్



అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సింపుల్‌గా కనిపిస్తూనే కుర్రకారు మనసుదోచేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ అమ్మడు చుడీదార్‌లో తన అంద చందాలతో మతి పోగొడుతుంది. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా రెండు సినిమాలతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. అందులో ఒకటి డిజాస్టర్ అయినా మరో మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ బ్యూటీ కెరీర్ మరింత ఫామ్‌లోకి వచ్చిందనే చెప్పాలి. ప్రేమమ్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైన చిన్నది అనుపమ పరమేశ్వరన్, ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరసగా ఆఫర్స్ అందుకుంటూ, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుంది. రీసెంట్‌గా పరదా మూవీతో తెలుగు అభిమానులను పలకరించింది ఈ బ్యూటీ కానీ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. కానీ కిష్కిందపురి సినిమాతో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకొంది. ఈ అమ్మడు డీజే టిల్లు స్క్వేర్ మూవీతో మంచి ఫాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యారు.దీంతో ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ అందుకుంటూ బ్లాక్ బస్టర్స్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది. సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ చిన్నది తాజాగా చుడీదార్‌లో తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది.